విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
మంగళవారం 28 జనవరి 2025 8 పేజీలు

వలసలు నివారించాలి

- జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలి
- రోజువారి వేతనం రూ.700 ఇవ్వాలి
- జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలి
- పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర -ఒంగోలు : జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులను వెంటనే ప్రారంభించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ ఎం.విజయ, జిల్లా కార్యదర్శి జివి రామారావు అధికారులను కోరారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఆర్.వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో వ్యవసాయ పనులు లేనందున వ్యవసాయ కూలీలు, పేదలు వలస బాట పట్టారన్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో ఇళ్లకు తాళాలు వేసి వలసలు వెళ్లడం జరిగిందన్నారు. గ్రామాలకు గ్రామాలే ఖాళీ అయ్యాయన్నారు. వ్యవసాయ కూలీలకు జీవించే హక్కును కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకంలో పారదర్శకంగా అమలు చేయాలని, చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చట్టం సమర్ధవంతంగా అమలు చేయడం కోసం రాజకీయ నాయకుల జోక్యం పూర్తిగా నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వ్యవసాయ కూలీలు జీవించటమే కష్టమైన ప్రస్తుత కాలంలో ఉపాధి హామీ చట్టంకు మరిన్ని పనులు పెట్టి అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలతో పాటు, రాయలసీమ జిల్లాలలో వర్షాలు సరిగా లేకపోవడంతో ఉన్న గ్రామాలలో పనులు దొరకక పోగా బ్రతకడం కోసం అప్పులు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. అప్పులు తీర్చడానికి ఉన్న గ్రామాలలో పనులు లేక, జీవనం కోసం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఏపీలోని కోస్తా జిల్లాలకు వలసలు పోతున్నారన్నారు. వలస పోయిన చోట ఉండటానికి సరైన వసతులు లేక కష్టనష్టాలకు లోన్ అవుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అక్కడ పరిస్థితులు చూస్తే చాలా దయనీయంగా, దుర్భరంగా ఉంటున్నాయన్నారు. రోజువారి వేతనం రూ. 700 ఇవ్వాలన్నారు జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. పనిచేసిన వారికి సకాలంలో వేతనాలు చెల్లించాలన్నారు. ఉపాధి హామీలు రాజకీయ జోక్యాన్ని ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల ప్రమేయాన్ని నివారించాలన్నారు. ఈపాటికే గ్రామాలు వదిలి వలసలు వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కరుణానిధి

ప్రధాన కార్యదర్శి పి.ప్రభాకర్

ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రాంబాబు

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కరుణానిధి, ప్రభాకర్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.కరుణానిధి, పి.ప్రభాకర్, పి.రాంబాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత యువజన సమాఖ్య ప్రకాశం జిల్లా 16వ మహాసభలు ఒంగోలులో ఘనంగా నిర్వహించినట్లు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ తెలియజేశారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల

మిగతా 2 లో...

చిన్న గుండెకు చేయూత

- కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా చికిత్సకు చర్యలు
- స్క్రీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

2లో

ప్రతి శనివారం స్వచ్ఛత దివాస్

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి శనివారం స్వచ్ఛత దివాస్ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అలాగే కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతం పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ ప్రతిపాదిత ప్రాంతంలో కలెక్టర్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. మధ్యాహ్నం మూడు నుంచి 4:40 గంటల వరకు ప్రాంతమంతా పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నిటిలో ప్రతి శనివారం స్వచ్ఛత దివాస్ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలన్నారు. చెత్తాచెదారం ఉండరాదని, కార్యాలయాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలువురు అధికారులను ఆయన ఆదేశించారు. హెచ్ఆర్డిఏ భవనం, ఉద్యానవన విశ్వవిద్యాలయం శిక్షణ కేంద్రం, విస్తరణ శిక్షణ కేంద్రం, ఈటిసి కార్యాలయ భవనాలు, సిబ్బంది విశ్రాంతి గదులు, వసతి గృహాలు, వంటశాల, భోజనశాలలు, ఖజానా శాఖ, రిజిస్ట్రేషన్ శాఖల కార్యాలయాల భవనాలను ఆయన పరిశీలించారు. ఆడిట్ శాఖ, బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయం, ఇంటెలిజెన్సి కార్యాలయం, డ్వామా, నైపుణ్యాభివృద్ధి సంస్థ, డి ఆర్ డి ఏ, పంచాయతీ శాఖ, అగ్నిమాపక, గృహ నిర్మాణ, మత్స్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరు

- రైతులకు మేలు కూటమి ప్రభుత్వ లక్ష్యం
- నీటి సంఘాల పదవులు అలంకరణ కాదు...బాధ్యత
- రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా సంఘాలు అప్రమత్తంగా ఉండాలి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యలు తలెత్తకుండా చివరి ఎకరం వరకూ సాగునీరు అందేలా నీటి సంఘాల సభ్యులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. అద్దంకిలో సాగునీటి సంఘాల అధ్యక్షులు, జలవనరుల శాఖ అధికారులతో మంత్రి సోమవారం సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ సాగునీటి సంఘాల పదవులు అనేవి అలంకరణ కాదని అది ఒక బాధ్యత అని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి బాధ్యతతో ఇచ్చిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. సుమారు వెయ్యి మంది వరకు ఉన్నసాగునీటి సంఘాల సభ్యులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే దాదాపు 1.75 లక్షల ఎకరాలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా సాగునీరు అందుతుందని తెలిపారు. సాగునీటి సమస్యలతో రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి గొట్టిపాటి మరోసారి స్పష్టం చేశారు.

గుండ్లకమ్మను నిర్వీర్యం చేసి ఇసుక దోచేసి..

గడిచిన ఐదేళ్ల కాలంలో సాగునీటి వ్యవస్థను జగన్ మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక రాష్ట్రంలోనూ విరిగిన ప్రాజెక్టుల గేట్లను యుద్ధ ప్రాతిపదికన బిగించి రైతుల సాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చేసిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని అన్నారు. సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని సాగునీటి సంఘాల సభ్యులు రైతులకు ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. వ్యవసాయ సీజన్ మొదలయ్యే సరికి జంగిల్ క్లియరెన్స్‌తో పాటు కాలువల మరమత్తులు పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేసుకుని సాగునీటి సమస్యలను ఫోటోలు తీసి సమస్య పరిష్కారమయ్యే విధంగా అధికారులను అప్రమత్తం చేయాలని సంఘాల సభ్యులకు మంత్రి గొట్టిపాటి సూచించారు. జలవనరుల శాఖ అధికారులతో పాటు సాగునీటి సంఘం సభ్యులూ సాంకేతికను వినియోగించుకోవాలన్నారు.

చిన్న గుండెకు చేయూత

- కార్పొరేట్ ఆసుపత్రుల ద్వారా చికిత్సకు చర్యలు
- స్క్రీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : జిజిహెచ్ ఆవరణలో బాల భవిత కేంద్రంలో జరుగుతున్న గుండె జబ్బులు (పుట్టుకతో) స్క్రీనింగ్ క్యాంపును కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా స్క్రీనింగ్ చెయ్యబడ్డ వారి కోసం ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామని, మొత్తం 60 మందికి స్క్రీనింగ్ చేస్తున్నామని, వీరిలో తొమ్మిది మందికి చికిత్స అవసరం అని అపోలో వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తొలి దశలో జబ్బును గుర్తించి మీరు స్క్రీనింగ్ కోసం ముందుకు వచ్చారని అన్నారు. చిన్న పిల్లల గుండె జబ్బుల చికిత్స నిమిత్తం చెన్నై అపోల్లో వారితో ఒప్పందం జరిగింది అని, వారి వైద్యుల పర్యవేక్షణలో ప్రస్తుతం స్క్రీనింగ్ జరుగుతుంది అని తెలిపారు. స్క్రీనింగ్ అనంతరం వారికి అవసరమైన చికిత్స అపోలో వారు అందిస్తారని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్నీ గమనించి గ్రామాల్లో వైద్య సిబ్బందికి మీ పిల్లల సమస్యలు తెలియ చేస్తే వారు స్క్రీనింగ్ కోసం పంపిస్తారని తెలిపారు. స్క్రీనింగ్, చికిత్స కోసం వచ్చే వారికి ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. బంగారు బాల్యంలో భాగంగా ఈ స్క్రీనింగ్‌కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు ముందుకు రావాలని ఎంత ఖర్చు అయినా ప్రభుత్వమే భరిస్తుంది అని తెలిపారు. చిన్న పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలు, ఎదుగుదలలో లోపం లాంటి వాటికి ఉచితంగా స్క్రీనింగ్ చేసి ఎంత ఖర్చు అయినా చికిత్స చేస్తామని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా తెలిపారు.

ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎస్ఐ కిషోర్ బాబు

విశాలాంధ్ర-పామూరు : గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఆదివారం ఘనముగా నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా పామూరు ఎస్ఐ టి.కిషోర్ బాబు ఉత్తమ సేవ పురస్కార ప్రశంసా పత్రంను అందుకున్నారు.

రవిశంకర్‌ను కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని రవి ప్రియ మాల్‌లో ప్రకాశం జిల్లా జనసేన నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ ని జనసేన పార్టీ దర్శి నియోజక వర్గం నాయకులు సోమవారం కలిశారు. మర్యాద పూర్వకంగా కలిసిన ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ నాయకులు కొండారు రామాంజనేయులు, కడియం హనుమంతరావు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మంత్రి బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-పీసీపల్లి : యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా పి.సి.పల్లి మండలంలోని అదే గ్రామంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో "పల్లె పండుగ" కార్యక్రమంలో భాగంగా నిర్మించిన సి.సి. రోడ్లను స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఆయన ప్రారంభోత్సవం చేసారు. అనంతరం కంచర్లవారిపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్‌ను మంత్రి, ఎం.ఎల్.ఏ. సందర్శించారు. 'విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేసారు. నాణ్యతపైన మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఖచ్చితంగా మెనూ పాటించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రాంగణంలో పి.ఎం. శ్రీ పథకం క్రింద రూ.64.70 లక్షల విలువైన అదనపు తరగతుల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఆట మైదానం లో పనుల కోసం రూ.5 లక్షలను కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీని సందర్శించారు. పి.ఎం. ఉష పథకం క్రింద నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ నిర్మాణము, ప్రస్తుత భవనాలకు మరమ్మతులు, పరికరాలు, మౌలిక సదుపాయాలకు సుమారు రూ. 5 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, 7 నెలల కూటమి పాలనలో 6 లక్షల కోట్ల పెట్టుబడులు, 4 లక్షల ఉద్యోగాలు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో 4 వేల ఎకరాల్లో రెన్యూబుల్ ఎనర్జీ ప్లాంట్, ప్రకాశం జిల్లాలో వెయ్యి ఎకరాల్లో భారత్ పెట్రోల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కనిగిరి ప్రాంతములో ఐఐటి ఏర్పాటు పైనా ప్రభుత్వము శుభవార్త చెప్పనుందని తెలిపారు.

విద్యాభ్యాసానికి ఇబ్బందులు లేకుండా చర్యలు

- మంత్రి గొట్టిపాటి రవికుమార్
- అద్దంకిలో ఉచిత సైకిళ్లు పంపిణీ
- 10 వేల సైకిళ్లు పంపిణీకి ప్రణాళిక

విశాలాంధ్ర - అద్దంకి : విద్యార్థుల విద్యాభ్యాసానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అద్దంకి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులను చదువుల వైపు ప్రోత్సహించేలా మంత్రి గొట్టిపాటి మరో కీలక ముందడుగు వేశారు. సుదూర ప్రాంతాల నుంచి చదువుకునేందుకు అద్దంకి పట్టణానికి వస్తున్న పేద విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థినులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా తమ చదువులు కొనసాగించాలని ఆకాంక్షించారు. అద్దంకి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 8,9 తరగతుల బాలికలకు సోమవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మంత్రి గొట్టిపాటి ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. సొంత నిధులు, నెదర్లాండ్స్ రోటరీ క్లబ్ తో పాటు కొందరు దాతల సహాయంతో విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. విద్యార్థినులకు సైకిళ్లను అందజేసిన అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా మిగిలిన వారితో చదువులో పోటీ పడాలని అభిలాషించారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రకాశం జిల్లాలో ఎక్కువ మంది పేదలు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యాభ్యాసం చేస్తుంటారని వెల్లడించారు. అటువంటి వారు స్కూల్‌కు రావాలన్నా సరైన రవాణా సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రవాణా సదుపాయం లేక చదువులు ఆగకూడదన్న మంత్రి గొట్టిపాటి అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఉన్న సుమారు 40 ప్రభుత్వ పాఠశాల బాలికలకు సైకిళ్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. మంత్రి గొట్టిపాటి ఔదార్యానికి విద్యార్థులు తమ కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

- రూ.5 కోట్ల వ్యయంతో ఏడాదిలో 10 వేల సైకిళ్ల పంపిణీ

ప్రస్తుతం 8,9 తరగతుల బాలికలకు సైకిళ్లు ఇచ్చామని ఇక్కడకు వచ్చిన తరువాత 6,7 తరగతుల విద్యార్థినులకు సైకిళ్ల అవసరాన్ని గుర్తించి వారికి కూడా 20 రోజుల్లో అందజేస్తామని హామీ ఇచ్చారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల బాలికలకు సుమారు 10 వేల సైకిళ్లు అవసరమని గుర్తించి వాటిని కూడా ఏడాదిలో అందజేస్తామని ప్రకటించారు. రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ వారి సహాయం, దాతల సహకారంతో పాటు సొంత నిధులతో నియోజకవర్గ బాలికలందరికీ సైకిళ్లను సమకూర్చుతామని ఆయన హామీ ఇచ్చారు. అందరికీ సైకిళ్లు అందజేయడానికి సుమారు రూ. ఐదు కోట్లకు పైగా వ్యయం అవుతుందని సంవత్సరంలోపు అందరికీ సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదేవిధంగా అద్దంకి ప్రభుత్వ పాఠశాలలో మరో ఐదు తరగతి గదులు కావాలని పాఠశాల యాజమాన్యం కోరారని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తరగతుల నిర్వహణకు మరో ఐదు గదులను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాస్తి రంగారావు, రోటరీ క్లబ్ నెదర్లాండ్స్ ప్రతినిధులు లియో జ్యాగ్ మేకర్, కీన్ వాన్డెన్ బెర్గ్ పాల్గొన్నారు.

కవాతు ప్రదర్శనలో ద్వితీయ స్థానంలో 'పేస్' విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంగోలు : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రకాశం జిల్లా పోలీసు యంత్రాంగం నిర్వహించిన కవాతు ప్రదర్శనను వీక్షించడానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఏ.ఎస్.దామోదర్ వ్యవహరించారు. కవాతు లో 7 కంటిన్జెంట్స్‌లో భాగమైన 34(ఎ) బెట్టాలియన్ కు చెందిన ఎన్‌సిసి కంటిన్జెంట్‌కు ద్వితీయ స్థానం పొందటం విశేషం. ఈ కావాతులో పేస్ కళాశాల విద్యార్థులు ఉండటం గమనార్హం, మొత్తంగా 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కంటిన్జెంట్‌కు సీనియర్ అండర్ ఆఫీసర్ శివ నారాయణ నేతృత్వం వహించారు, రెండవ సూత్రదారిగా జూనియర్ అండర్ ఆఫీసర్ నరేష్ వ్యవహరించారు, పెరేడ్‌ను వీక్షించిన ముఖ్య అతిథి జిల్లా మెజిస్ట్రేట్ తమీమ్ అన్సారియా ఐ.ఏ.ఎస్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఏ.ఎస్. దామోదర్ విద్యార్థులకు జ్ఞాపికను అందజేశారు.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష్య ప్రధాన కార్యదర్శులుగా కరుణానిధి, ప్రభాకర్

(మొదటిపేజీ తరువాయి)

నుండి 200 మంది యువతీ యువకులు పాల్గొని మహాసభను జయప్రదం చేశారని వారు తెలియజేశారు. మహాసభలలో 29 మందితో నూతన కౌన్సిల్‌ను ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు.

ఏఐవైఎఫ్ నూతన జిల్లా సమితి

ఏఐవైఎఫ్ ప్రకాశం జిల్లా మహాసభలలో నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగిందని నూతన జిల్లా అధ్యక్షులుగా ఆర్ కరుణానిధి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి. ప్రభాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి రాంబాబు, ఉపాధ్యక్షులుగా సుబ్బారావు, మనోజ్ కుమార్ సురేష్, పవన్ కళ్యాణ్,గోపి కోటయ్య, రామాంజనేయులు కోశాధికారిగా స్వర్ణ వెంకటరమణ ను ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ తెలిపారు.

మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాలివే

ప్రకాశం జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,కనిగిరిలో నిమ్జ్ పరిశ్రమ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, దొనకొండలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి కల్పించాలని,ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మార్కాపురంలో పలకల పరిశ్రమను అభివృద్ధి చేసిఎక్కువ మంది ఉద్యోగాలు కల్పించాలని,అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఈ సంవత్సరం మార్చి నెలలో జరగనున్న పబ్లిక్ పరీక్షల సందర్భంగా హెచ్ఎంపాడు మండలంలోని దొడ్డిచింతల, తురకపల్లి, ముప్పళ్లపాడు, నందనవనం ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థులకు డిసిఈబి స్టడీ మెటీరియల్‌ను కనిగిరి వైఎస్ఆర్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అధ్వర్యంలో చిట్యాల వెలుగొండారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి, పలువురు ప్రముఖులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పెద్ది రాజు మాట్లాడుతూ చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి చేస్తున్న స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం విద్యార్థులకు మరింతగా ఉపయోగ పడుతుందని, ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో పరీక్ష ఫలితాలలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థి కి 5వేల రూపాయల నగదు, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి 3వేల రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు. అలానే మండలంలో టాప్ ర్యాంక్ విద్యార్థికి అలాగే తల్లి తండ్రులు లేని విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఫీజు ట్రస్ట్ తరుపున చెల్లిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్లు ట్రస్ట్ చైర్మన్ చిట్యాల విజయ భాస్కర్‌రెడ్డిని శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇన్చార్జి కస్తాల బాలాజీ, మధురెడ్డి, చిన్న,లింగేశ్వరావు, రాజు.రాజాగురుప్రసాద్,రమణారెడ్డి, వెంకట కాసయ్య,వెంకటరెడ్డి, మోహనరెడ్డి, నాగర్జునరెడ్డి, సాంబిరెడ్డి, మౌలాలి, కె.నారాయణ, స్నేహ వెంకీ, వెంకట స్వామిరెడ్డి, వెలుగొండయ్య, తిరుపతిరెడ్డి, కమాల్, గోపీ, బాలబ్రహ్మం, వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని రేగుమను పల్లె పంచాయతీలో గొల్లగట్టు పశువైద్యాధికారిని వీర్రాజు లక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈశిబిరంలో 985 గొర్రెలు మేకలకు 32 దూడలకు నట్టల నివారణ మందు తాపించామని, మూడు గేదెలకు చూడి పరీక్షలు, నాలుగు గేదెలకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్ చేశామని, అనారోగ్యానికి గురైన 10 గేదెలకు మందులు అందజేయడం జరిగిందన్నారు. పశువుల ఆరోగ్యాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోషకులకు వివరించడం జరిగిందన ఆమె పేర్కొన్నారు. తొలుత ఈ వైద్య శిబిరాన్ని టిడిపి నాయకులు గంటా రమణారెడ్డి, సింగారెడ్డి జయరామిరెడ్డి ,గంట అంజిరెడ్డి, కోడె గురవయ్య ,గాయం నాగార్జున్ రెడ్డి లు ప్రారంభించారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ గౌరీ శ్రీరెడ్డి, మెగావత్ శివాజీ నాయక్, కోటేశ్వరరావు, బి శ్రీనివాసులు ఆఫీస్ సబార్డినేట్ కాసు వెంకటేశ్వర్ రెడ్డి పశుపోషకులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధి చేసుకోవాలి

డాక్టర్ బాలు నాయక్

విశాలాంధ్ర-పెద్దారవీడు : రైతులందరూ దూడల, గేదెలు, ఎద్దులు మరియు సన్న జీవాలు పెంపకంలో తగు జాగ్రత్తలు వహించాలని పెద్దారవీడు పశువైద్య అధికారి ఎం.బాలు నాయక్ రైతులకు సూచించారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం సుంకేసుల గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. గేదెలకు సకాలంలో టీకాలు వేయించాలని గొర్రెలు, మేకలను బొబ్బటీకాలు వేయించాలన్నారు. పెయ్యదూడలను పుట్టించే వీర్యం హాస్పటలలో అందుబాటులో ఉందని దాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పాడి రైతులకు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం గొర్రెలు,మేకలు లేగ దూడలకు నట్టనివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుద్దెపోగు రమేష్, మాజీ సర్పంచ్ అనుముల ప్రసాదు, మండల టిడిపి యూత్ అధ్యక్షులు పాముల పోలురాజు, అనుమూల వెంకటేశ్వర్లు, పశు వైద్య సిబ్బంది షేక్.ఇస్మాయిల్, పి.కిరణ్, షేక్.అమీర్ భాష, షేక్.అల్లా భక్ష్, ఎం.వీరంజి నాయక్, ఎ.తులసీరామ్ నాయక్, కె.రాజారావు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పొందుగుల రామిరెడ్డి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఉత్తమ జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పొందుగుల రామ్ రెడ్డికి, ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాన్ని ఆదివారం ఒంగోలులో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఆర్.దామోదర్, జాతీయ ఉపాధి పథకం పీడీ జోసఫ్ కుమార్, జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా అవార్డు అందుకున్న రామిరెడ్డి మండలంలో తన వృత్తి ధర్మాన్ని అంకిత భావంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డు రాగా, అందులో దోర్నాలమండలం ఉపాధి హామీ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు చీమకుర్తి క్రీడాకారుడు

విశాలాంధ్ర-చీమకుర్తి : జాతీయ స్థాయి హాకీ పోటీలకు చీమకుర్తికి చెందిన క్రీడాకారుడు ఏ.సూర్య తేజ ఎంపికైనట్లు గెలాక్సీ స్పోర్ట్స్ క్లబ్ కోచ్ కె. వెంకట్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 2వ తారీఖు వరకు జరుగు జాతీయ అండర్ 19 హాకీ పోటీల్లో చీమకుర్తి విద్యార్థి పాల్గొంటారని తెలిపారు. గేమ్స్ సెక్రటరీ చంపారెడ్డి హాకీ ప్రకాశం అసోసియేషన్ సెక్రటరీ ఏ.సుందర్ రామిరెడ్డి. జాయింట్ సెక్రెటరీ టి.రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : గణతంత్ర దినోత్సవ సందర్భంగా సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు కొలకలూరి రమేష్ ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు గ్రామంలోని లైబ్రరీ సెంటర్లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు బోడపాటి వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆర్టిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాదుగుల వెంకటేశ్వర్లు, స్థానిక వైద్యులు డాక్టర్ సుబ్బారావు, అడ్వకేట్ పి.వేణు రిటైర్డ్ టీచర్ గద్దె శేషయ్య, గోసుగుంట వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

దాతలకు ధన్యవాదాలు

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి పట్టణంలోని ఎస్.కే.ఆర్ బదిరుల ఆశ్రమ పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చీమకుర్తి పట్టణ వైద్య నిపుణులు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి.జవహర్ పాల్గొన్నారు. మొదటగా దాతలు నరసింహులు రంగయ్య ధర్మపత్ని నారాయణమ్మ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు. ఎస్. కే.ఆర్.బదిరుల పాఠశాలకు విద్యార్థిని విద్యార్థులకు బెడ్స్ కొరకు అడుసుమల్లి రంగయ్య 15000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. అంజిరెడ్డి, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సూనె హేమ సుందరం, ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరినారాయణ, సాయి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాదు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్నఎంపీడీవో

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో సురేష్ బాబును పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. సత్కరించిన వారిలో మండల పరిషత్ ఏవో ఈదర విజయలక్ష్మి, ఈవో ఆర్ డి రమణమ్మ పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ ఏపీవో వాసంతి సచివాలయం సిబ్బంది ఉన్నారు.

కస్తూర్బాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రమైన రాచర్లలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కస్తూర్బా పాఠశాల నందు ప్రిన్సిపల్ డి.మాలకొండమ్మ జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. అదేవిధంగా రెవెన్యూ కార్యాలయం పోలీస్ స్టేషన్ ఎంపిడిఓ కార్యాలయంలలో అధికారులు జండాలను ఎగరవేశారు. కస్తూర్బాలో చదువుతున్న విద్యా ర్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

ఉత్తమ ఎంపీడీఓ నాసర్ రెడ్డి అభినందనలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్న నాసర్ రెడ్డికి సోమవారం మండల టిడిపి నాయకులు, మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బట్టి సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాసర్ రెడ్డికి పూలమాలలతో శాలు వాలాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో నలుగురు ఎంపీడీఓలకు అవార్డు రాగా అందులో దోర్నాల ఎంపీడీఓ నాసర్ రెడ్డి ఉండడం అభినంద నీయమంటూ దోర్నాల మండల టిడిపి నాయకులు శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టీడీపీ అధ్యక్షులు యర్వే మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి,తాతి రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు మురళి, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సన్మానం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్న నాసర్‌రెడ్డికి సోమవారం పంచాయతీ కార్యదర్శులు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాసర్ రెడ్డికి పూలమాలలతో శాలువాలాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో నలుగురు ఎంపీడీఓలకు అవార్డు రాగా అందులో దోర్నాల ఎంపీడీఓ నాసర్ రెడ్డి ఉండడం అభినంద నీయమంటూ దోర్నాల పంచాయతీ కార్యదర్శులు శివ కోటేశ్వరరావు, రంగయ్య, బి.నాగార్జున సింగ్, రాము, వెంకటేశ్వ రరావు, ఆచారి, సునీత షేక్ మున్ని, వసుంధర, శ్రీనివాసులు, సత్కరించి అభినందనలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు మున్సిపల్ హైస్కూల్లో 1974 బ్యాచ్‌కి సంబంధించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం 51వ సంవత్సరం మడనూరు బీచ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారుగా 80 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం నుండి ఆటల పోటీలు డాన్సులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు మ్యాజిక్ షో ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ నిర్వహించారు. అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 50 సంవత్సరాలు తర్వాత ఇలా కలుసుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉందని అలాగే ఇలాంటి కార్యక్రమాలు మేము ప్రతి సంవత్సరం కూడా అందరం కలిసి నిర్వహించు కుంటా మని తెలిపారు. అలాగే స్కూల్‌కి వెళ్లే రోజుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను చిలిపి చేష్టలను గుర్తు చేసుకొని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కారుమూడి ఆంజనేయులు దండు అంజిరెడ్డి ఎలమంద బాబు షేక్ సిరాజ్ ఆరీగ మల్లికార్జున మొలకల పల్లి వెంకటేశ్వర్లు నాగమల్లేశ్వరి గిరిజ చివుకుల అనురాధ ఉషా. ఉమామహేశ్వరి డాక్టర్ రాధా రాణి, 1974 పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి డోలాను కలసిన పువ్వాడి, యారవ

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చెర్లోపల్లి మండలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలలో సోమవారం పాల్గొన్నారు. పాలేటి గంగ దేవస్థానం వద్ద సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామిని పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యువ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు మర్యాదపూర్వకముగా కలిసారు. మంత్రి బాల వీరాంజనేయ స్వామిని పువ్వాడి వెంకటేశ్వర్లు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వివిధ ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, టీడీపీ ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి యస్.డి అమీర్ బాబు,తూర్పు కొడిగుడ్ల పాడు సర్పంచ్ దారపనేని కొండా బాబు,గడ్డం శేషాద్రి ఉన్నారు.

ఎస్సైకి ప్రతిభ అవార్డు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పలు కేసులను చాకిచక్యంగా చేదించిన నాగులుప్పలపాడు ఎస్సై బి.శ్రీకాంత్ ప్రతిభ అవార్డు అందుకున్నారు. రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న దుండగులను శ్రీకాంకుళం జిల్లా వరకు వెళ్లి వారిని అరెస్టు చేసి ఇక్కడకు తీసుకొచ్చారు. అంతేకాకుండా వారి నుంచి నగదు రికవరీ చేశారు. సైబర్ నేరగాళ్ల ఓ వ్యాపారి వద్ద నుంచి అక్రమంగా రూ.10 నగదు దోచుకోవడంతో నిందితుడిని చాకిచక్యంగా పట్టుకున్నాడు. దీంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు, సీసీ కెమరాల పునరుద్దరణ తదతర అంశాల్లో ఆయన ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో ఆయన ప్రతిభ అవార్డుకు ఎంపికై ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయన పలువురు మండల వాసులు అభినందించారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి మండలంలోని రూ 1.47 కోట్లతో ఇటీవల నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను రాష్ట్ర సాంఘిక సంక్షేమం విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమం సచివాలయం మరియు గ్రామ వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి సోమవారం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి కేజీబీవీ పాఠశాల వరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 35 లక్షలు పీసీ పల్లి ప్రధాన బస్టాండ్ సెంటర్లో రూ 80 లక్షలతో పీసీపల్లి సచివాలయం వద్ద నూతనంగా రూ 7 లక్షలతో నూతనంగా నిర్మించిన పీసీ పల్లి మండలం లోని కమ్మవారిపల్లి గ్రామంలో రూ 25 లక్షలతో నిర్మించిన నూతన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎక్కడైనా రోడ్లపై గుంతలు చూశాం కానీ గత ప్రభుత్వంలో గుంతల్లో రోడ్లు ఉండేవని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సౌకర్యవంతమైన రహదారులు కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి ఎక్కడా లేని విధంగా ముందుకు సాగుతుందన్నారు. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డప్పటి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తూ సంక్షేమం దిశగా అడుగులు వేస్తున్నామని అలాగే గ్రామాల్లో ఎక్కడా తాగునీరు, రోడ్ల సమస్య లేకుండా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండలంలోని పెదరాజుపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలోని పెదరాజుపాలెం గ్రామంలో ఉచిత రైతు సేవా కేంద్రం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీజీ.పేట. పశు వైద్యశాల పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్.కె.మునీర్ మాట్లాడుతూ గ్రామంలోని సన్నజీవాల రైతులు ఎలాంటి అనారోగ్య సమస్యలు గురి కాకుండా నష్టపోకుండా ముందుగానే టీకాలు చేయించుకొని వ్యాధులని నివారించుకోవాలి అని. అందుకు కావాల్సిన టీకాలు పశు వైద్యశాల నందు అందుబాటులో వున్నాయని టీకాలు వేయుటకి మీ రైతు సేవా కేంద్రంనందు మా పశు వైద్య సహాయకులు అందుబాటులో వుంటారని, మీరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని నష్టనివారణ అరికట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 400 గేదె, గొర్రెలు, మేకలలో నట్టల నివారణ, 6 గేదెలకు కృత్రిమ గర్భధారణ 10 గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎన్డీఏ కూటమి నాయకుడు రామకృష్ణంరాజు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని అందరూ సన్నజీవల రైతులు సద్వినియోగ పరుచుకొని టీకాలు వేయించాలి అని కోరడం అయినది. ఈ కార్యక్రమంలో పెదరాజుపాలెం సర్పంచ్ పందిళ్ళ నాగమణి, ధనెంకుల మాలకొండయ్య, నాగరాజు, దర్శి ఆదినారాయణ, పశు వైద్య సహాయకులు వెంకటేశ్వర్లు, శివనారాయణ, నూర్జహాన్, వినీత్ బాబు, నవీన్, హనుమంత్ సన్న జీవాల పెంపకం దారులు, పాడి గేదెల రైతులు పాల్గొనడం జరిగింది.

భద్రాది సీతారాములను దర్శించుకున్న బైరెడ్డి, దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు సోమవారం భద్రాచలంలోని ఆ భద్రాది సీతారాములను దర్శించుకున్నారు. సీతారామయ్య, కోర్కెలు తీర్చే కోదండ రామయ్య అని భక్తులు అపారమైన నమ్మకంతో భద్రాచలంలోని సీతారాముల వారిని దర్శించుకుంటారని, దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు. యడవల్లి వెంకటరెడ్డి, జాజం హరికృష్ణ సీతారాములను దర్శించుకున్న వారిలో ఉన్నారు.

ఉత్తమ సర్వేయర్ అవార్డు అందుకున్న రాజశేఖర్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని గరిమెన పెంట గ్రామ సర్వే గా విధులు నిర్వహిస్తూ, ఇన్చార్జి మండల డిప్యూటీ సర్వేయర్‌గా పనిచేస్తున్న మల్లారపు రాజశేఖర్ జిల్లా ఉత్తమ సర్వేయర్ అవార్డు అందుకున్నారు. రాజశేఖర సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ సర్వేయర్ అవార్డును ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీం అన్సారి, జిల్లా ఎస్పీ దామోదర్ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సర్వేయర్ అవార్డు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న రాజశేఖర్ కు తాసిల్దార్ ఆవుల సురేష్, ఆర్ఐ వీఆర్వోలు గ్రామల సర్వేర్లు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

కళలతో..క్రమశిక్షణ

విశాలాంధ్ర-ఒంగోలు : కళారూపాలు కళలను నేర్చుకోవటం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ కె.స్వర్ణలత అన్నారు. సంస్కార భారతి ఆధ్వర్యంలో విద్యార్థులకు కలసి పాడుదాం దేశభక్తి గీతాల బహుమతి ప్రదానోత్సవ సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర పోరాటంలో దేశభక్తి గీతాల ప్రాధాన్యత మరువలేనిదన్నారు. ఆంధ్రకేసరి విద్యా కేంద్రంలో జరిగిన కలసి పాడుదాం దేశభక్తి గీతాల పోటీల్లో బృందగీతాలాపన పోటీల్లో సుమారు 40 బృందాలు పాల్గొన్నాయి. వీరిలో నారాయణ ఈటెక్నో, జుపిటర్, ఢిల్లీ, నిర్మల హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ బృందాలుగా ఎంపిక చేసి ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ స్వర్ణలత బహుమతులు అందజేశారు. సభకు అధ్యక్షత వహించిన ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ సాహిత్యం ఆలోచింపజేస్తే సంగీతం ఆనందింపజేస్తుందన్నారు. సంగీత సాహిత్యాలు స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిపోసాయని పేర్కొన్నారు. ఎకెవికె కాలేజీ చైర్మన్ మండువ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను సన్మార్గంలో తీర్చిదిద్దేందుకు ఎకెవికె విద్యా సంస్థలు నిరంతరం కృషిచేస్తున్నాయని తెలిపారు. సంస్కార భారతి జిల్లా కన్వీనర్ పత్తి రంగమన్నార్ మాట్లాడుతూ కళల ద్వారా సంస్కారవంతమైన సమాజాన్ని రూపొందించేందుకు ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవానికి, స్వాతంత్ర్య దినోత్సవానికి, హిందు దేవతల విశిష్టమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశభక్తి, దైవభక్తిని పెంపొందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కోటి సూపర్‌మాల్ అధినేత కోటి సూర్యనారాయణ పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా ఐ.మురళీకృష్ణ, పద్మా సురేష్, శారద, హరిప్రియ వ్యవహరించారు.

అర్జీదారుల పట్ల సహృదయంతో వ్యవహరించాలి

- ఎస్పీ తుషార్‌డూడి

విశాలాంధ్ర - బాపట్ల : అర్జీదారుల పట్ల సహృదయ భావనతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. బాపట్ల జిల్లా ఈపురుపాలెం గ్రామానికి చెందిన మురళి ప్రసాద్ గత నెల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకోవటంతో నడవలేని స్థితిలో ఉండి వీల్‌చైర్‌పై తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. అతడి పరిస్థితిని పోలీస్ అధికారుల ద్వారా తెలుసుకున్న ఎస్పీ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ క్రింద ఉన్న అర్జీదారుడి వద్దకు స్వయంగా వెళ్లి యోగ క్షేమాలు, శస్త్ర చికిత్స గురించిన వివరాలు అడిగి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అతని సమస్యను కూలంకషంగా విని ఇచ్చిన అర్జీని పరిశీలించారు. చట్ట పరిధిలో సమస్య పరిష్కరానికి కృషి చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. అధికారులతో సమన్వయంతో వ్యవహరిస్తూ సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ స్పందించిన తీరుపట్ల అర్జీ దారులు హర్షం వ్యక్తం చేశారు. అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలు నిర్ణిత గడువు లోగా పరిస్కారం చూపాలన్నారు. అర్జీ దారుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ఎస్పీ పోలీస్ అధికారులను హెచ్చరించారు. వివిధ సమస్యల పరిష్కరానికి మొత్తం 51 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇనిస్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్.ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి : డీఈవో

విశాలాంధ్ర - అద్దంకి : విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని బాపట్ల డీఈవో పురుషోత్తం అన్నారు. సోమవారం అద్దంకి బాలికల ఉన్నత పాఠశాల, తిమ్మాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థుల హాజరు తక్కువ అయితే వారి కి తల్లికి వందనం పథకం రాదని విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు, ఎంఈఓలు సుధాకర్, గంగాధర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు:సీఐ రాంబాబు

విశాలాంధ్ర - బాపట్ల : చట్టవ్యతిరేఖ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని బాపట్ల పట్టణ సీఐ రాంబాబు హెచ్చరించారు. పట్టణంలో రాజీవ్‌గాంధీ కాలనీలో కోడిపందెం స్థావరంపై సోమవారం తన సిబ్బందితో దాడి చేసి 8 మంది కోడిపందెం రాయుళ్లను అరెస్టు చేశారు. మూడు పందెంకోళ్లు వారి వద్ద ఉన్న రూ.6080 నగదును స్వాధీనం చేసుకున్నారు. కోడిపందెం, పేకాట ఆడుతుంటే సమాచారం అందించాలని సీఐ రాంబాబు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

గోవులను పరిరక్షించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాలలో గత నెల రోజులుగా గోవులు వ్యాధుల బారిన పడి, ప్రమాదాల్లో మృతి చెందుతున్నాయి. చీరాల గోపరిరక్షణ సమితి సభ్యులు సేవలు అందించినప్పటికి ఫలితం ఉండటం లేదు. అధికారులు ప్రత్యేక చొరవతో మృత గోవుల ఖనన కార్యక్రమాలకు సహకారం అందిస్తున్నారు. గోవుల స్వంత యజమానులు వాటినుండి వచ్చే ఆదాయంపై దృష్టి పెట్టి పోషణలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో గోవులు రోడ్లపైనే ఉంటూ ప్లాస్టిక్ సంచులలోని వ్యర్థాలను తింటూ రోగాల బారిన, రహదారికి అడ్డంగా ఉంటూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఈ నేపథ్యంలో చీరాల గో పరిరక్షణ సమితి సభ్యులు మునిసిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, మునిసిపల్ చైర్మన్ జంజ నం శ్రీనివాసరావు, చీరాల మండల కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ డి అర్జున్‌కు గో పరిరక్షణ విషయమై విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. గుమ్మ బాలాజీ, టి కళ్యాణ్, శబరి, లక్ష్మణ్, శంకర రావు, శేషశాయి, మహిళలు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు అల్పాహారం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని గన్నవరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ఆయన జన్మదినం సందర్భంగా పూలదండలకు, కేకులకు పెట్టే ఖర్చును విద్యార్థులకు ఉపయోగపడేలా ఉపయోగించమన్నందున ఆ ఖర్చును పదో తరగతి విద్యార్థులకు వారి పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతిరోజు సాయంత్రం అల్పాహారం అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ నెల రోజులు బాగా చదువుకొని మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గల్లా వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ రామకృష్ణ , ఉపాధ్యాయులు ఆరే నాగిరెడ్డి, పోపూరి భాగ్యలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గణితశాస్త్ర అధ్యాపకుడు 'గద్దె'కు డాక్టరేట్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని గణిత శాస్త్ర విభాగంలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్దె సాంబశివరావుకు "సాఫ్ట్ ఫజీ సాఫ్ట్ బూలియన్ నియర్ రింగ్స్‌పై బీజగణిత నిర్మాణాలకు సహకారాలు అనే థీసిస్ గాను పి హెచ్‌డి డిగ్రీని ప్రధానం చేశారు. ఆయన కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్, గణిత శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ డి. రమేష్ మార్గదర్శకత్వంలో పి.హెచ్.డిని చేశారు. అంతే కాకుండా వివిధ అంతర్జాతీయ పరిశోధనా పత్రికలలో 8 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఈ సందర్భంగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల యాజ మాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ ,గణిత శాస్త్ర విభాగాధ్యక్షులు డాక్టర్ కె.వి.యల్.యన్. ఆచార్యులుగణితశాస్త్ర అధ్యాపక సిబ్బంది అభినందనలను తెలియజేసారు.

ఉత్తమ సేవలకు సమాజం గుర్తింపు

విశాలాంధ్ర-పర్చూరు: ప్రజలకు అందించే సేవలను సమాజం గుర్తిస్తుందని రోటరీ జిల్లా పూర్వ గవర్నర్ తాళ్ళ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. స్థానిక రోటరీ భవన్‌లో సపోర్ట్ 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో నిష్ణాతులైన వృత్తి సేవలందించిన వారికి దుశ్శాలువాతో పూలాంకృతులను చేసి జ్ఞాపికలను అందించారు. బ్యాంకు మేనేజర్లు వీరేపల్లి రఘువర్మ, ప్రదీప్ కుమార్, గ్రామీణ క్రీడల నిర్వాహకులు గోరంట్ల భాస్కర రావు, ఆరోగ్య కార్యకర్త మేరుగ విజయశ్రీ, ఆర్ఎంపీ చందలూరి సునీల్ బాబు, కార్మికుడు తుపాకుల మహాలక్ష్మయ్యలను రోటరీ ప్రతినిధులు ఘనంగా సన్మానించి సేవలను అభినందించారు. కార్యక్రమంలో పర్చూరు రోటరీ క్లబ్ వ్యవస్థాపకులు లంకా రఘురామిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ తేళ్ళ రమేష్‌చంద్ర, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు తోకల కృష్ణమోహన్, ఆంజనేయులు, ప్రతినిధులు కోటా శ్రీనివాసరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, కోటా హరిప్రసాద్, కొల్లా నరేంద్రకుమార్, సదానందరెడ్డి, కోడూరి సుబ్ర హ్మణ్యాచారి, ఉదయభాస్కర్, పోలిశెట్టి చంద్రం, ఆకుల వెంకటేశ్వరరావు, దొప్పలపూడి శేషబాబు, వెంకటసుబ్బయ్య, కొల్లా సుబ్బారావు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారిణి బి జోత్స్న అన్నారు. సోమవారం గుళ్ళ పల్లి రైతు సేవ కేంద్రం వద్ద ఉచిత పశువైద్య శిబిరాన్ని బాపట్ల పార్లమెంటరీ పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు ఉప్పాల సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న రైతులు పశువుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. అంతేకాకుండా దగ్గరలోని పశువైద్యశాలలో అన్ని రకాల వ్యాధులకు ఉచిత పశు వైద్యం మందులు అందుబాటులో ఉంటాయని వినియోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోలకారం మురళీకృష్ణ,మండల తెలుగు యువత అధ్యక్షుడు కాటూరు నాగేశ్వరరావు, పశు వైద్య సిబ్బంది హారిక, అంకిత, శ్రావణి, హరీష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల నుండి వెడుతున్న ఎన్ హెచ్ 216 పై అతి వేగంతో వెడుతున్న వాహనాల ద్వారా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మధ్యకాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఉత్తర్వుల మేరకు చీరాల డీఎస్పీ మొహమ్మద్ మోయిన్ ఆదేశాల మేరకు చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు వేటపాలెం ఎస్ఐలు బైపాస్ జంక్షన్‌ల ప్రదేశాల్లో ఇసుకతో నింపిన డ్రమ్స్, హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో వాహనాల అతి వేగంతో రోడ్డు ప్రమాదాలు జరిగే సమస్య తీరనున్నది. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి

విశాలాంధ్ర - వేమూరు : గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివన్నారాయణ తెలియజేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యల్లమాటి మోహన్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాల మేరకు అధికారులు గ్రామాల అభివృద్ధికి పనిచేయాలన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి నిధుల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సమావేశంలో చర్చించారు. ముందుగా మండల శాఖ అధికారులు తమ శాఖల పనితీరును సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి హేమలత, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పార్వతి, ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత

విశాలాంధ్ర - నిజాంపట్నం : విద్యార్థులకు దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని ముత్తుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.వనజాక్షి అన్నారు. గతంలో ముత్తుపల్లి జడ్పీ హై స్కూల్లో సైన్స్ ఉపాధ్యాయురాలుగా పనిచేసిన మెరుగుపాల కమల కుమారి తల్లి మెరుగుపాల శేషమ్మ జ్ఞాపకార్థం పాఠశాలలో చదివే విద్యార్థులకు 150 భోజనం స్టీల్ ప్లేట్లను సోమవారం ప్రధానోపాధ్యాయురాలు కె.వనజాక్షి అధ్యక్షతన విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కె.వనజాక్షి మాట్లాడుతూ విద్యార్థులకు సహకారం అందించడానికి దాత ముందుకు రావడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేసిన దాత ఎం.కమల కుమారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాత ఎం.కమల కుమారి మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగుపాల సలీమ్, ఉపాధ్యాయులు ఏం.వి నాగ బసవయ్య, నాగరాజు, వి.గౌతమి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జాఫర్‌కు ప్రశంసాపత్రం, అవార్డు

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ) గా పనిచేస్తున్న షేక్ జాఫర్ విధి నిర్వహణలో తాను చేసిన సేవలకు గుర్తింపుగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ రోజున డ్వామా పీడీ విజయలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం, అవార్డును అందుకున్నారు. గతంలో కూడా షేక్ జాఫర్ ప్రశంసా పత్రం, అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జాఫర్ ను మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఇబ్రహీంను పరామర్శించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : సేఫ్టీ డ్రైవర్ షెక్షావలి వివాహ కార్యక్రమానికి హాజరై, అలాగే ఇటీవల బ్రెయిన్ ఆపరేషన్ చేయించుకున్న దోర్నాల ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇబ్రహీంని సోమవారం పరామర్శించిన వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించి అడిగి తెలుసుకున్నారు. మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్, ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, ఒంటేరు నాగేశ్వరరావు, చంద్రకాంత్ నాయక్ పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా రాణించాలి

ఎస్‌ఎంఎల్ జె కళాశాలలో ఉచిత మధ్యాహ్న భోజనం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : ఎస్ఎంఎల్జె కళాశాలలో చదివే విద్యార్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం కార్పొరేట్ కళాశాలకు దీటుగా సాధించాలని డాక్టర్ బాబూరావు అన్నారు. చీరాల పట్టణానికి సమీపంలోని బొద్దున ఉన్న విద్యబండగారం సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం పథకం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐ బాబూరావు మాట్లాడుతూ సెయింట్ మార్క్స్ జూనియర్ కళాశాలలో ఎక్కువ శాతం పేద మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు ఉంటారని అటువంటి వారికి చేయూతనందించడానికి తాము గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని అన్నారు. మార్చిలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలలో కూడా విద్యార్థులు ఎక్కువ శాతం విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి కళాశాల లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అధ్యక్షత వహించగా కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగరరావు కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయశీలరావు, పుష్పరాజులు మాట్లాడుతూ శ్యామ్, సుధాకర్, సుదీప్తి దంపతులు (దుబాయ్) వారి తల్లిదండ్రులైన పాల్ ప్రసాద్, విశ్రాంతమ్మల జ్ఞాపకార్థం గత పది సంవత్సరాల నుండి కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని, మరికొందరు దాతలు కూడా ముందుకు వచ్చి విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందజేయడం శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి చీరాల ఏరియా కోఆర్డినేటర్ విభగవాన్ దాస్, ఎన్ బాబూరావు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కృతజ్ఞతాభివందనాలు: ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలుగు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి పుట్టినరోజు వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకల నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరికి రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు విదేశాల నుంచి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నేతలు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి బర్త్ డే వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి కనివిని ఎరుగని రీతిలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేశారు. ఎమ్మెల్యే పిలుపుమేరకు ప్రజలు నాయకులు అధికారులు పుష్పగుచ్ఛాలు కేకుల స్థానంలో నోటు పుస్తకాలు పెన్నులు అందించి అభిమాన నాయకుడి నిర్ణయాన్ని స్వాగతించారు. ప్రజాసేవే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. తన జన్మదిన వేడుకల్లో వేలాదిగా పాల్గొని మెడికల్ క్యాంపులు కంటి వైద్య శిబిరం, దివ్యాంగుల సేవా కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేనన్నారు. ఎన్టీఆర్ ఆశీస్సులు చంద్రబాబు స్ఫూర్తితో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందజేస్తానన్నారు.

ఆదిలక్ష్మి వెంకటపతిరాజుకు సత్కారం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మంచివారు, మృదుస్వభావి, సేవా తత్పరులు, సహృదయులు రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత లక్కిరెడ్డి ఆదిలక్ష్మి వెంకటపతి రాజు దంపతులను మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత ఆదిలక్ష్మి మన మండలంకు ,మన బాపట్ల నియోజకవర్గముకు, మన జిల్లా మొత్తం గర్వించదగిన విషయమని అని అన్నారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఆలోచిస్తు, పనిచేస్తున్న మీకు తోడుగా ఎంఎల్ఏ వేగేశన నరేంద్ర వర్మ సహాయ సహకారంతో మంతెనవారిపాలెం గ్రామాన్ని ఒక మాదిరి(మోడల్)గ్రామముగా తీర్చి దిద్దుతారని, మీరు చేసిన గ్రామ అభివృద్ధిని మిగతా గ్రామాలు అందరికీ మాదిరిగా ఉంటారని, కోవిడ్ సమయంలో మీరు చేసిన సేవా కార్యక్రమాలు,మీ ఆలోచన విధానం హర్షించదగినది. మీరు ఇంకా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

బాలుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల : ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటం ఎగరేస్తూ హనీష్ (12) బాలుడి విద్యుత్ షాక్ గురై కుడి చేతిని పోగొట్టుకున్న సంఘటన ప్రకాశం జిల్లా పేర్న మెట్ట గ్రామంలో చోటు చేసుకుంది. జరిగిన సంఘటన తెలుసుకున్న మేఘనా మెడికల్స్ పార్ట్నర్ అయిన మద్దాల హేమంత్ కుమార్ తన స్నేహితులతో ఈ సంఘటన గురించి చర్చించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసేందుకు నడుం బిగించారు. తన స్నేహితులు కామాక్షి మెడికల్ డిస్ట్రిబ్యూటర్ రాఘవ,రఘురామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్, వంశి రెడ్డి, రేవంత్,మేఘన మెడికల్ షాప్ సిబ్బంది అందరితో కలిసి చీరాల అనిత హాస్పిటల్ చికిత్స పొందుతున్న బాలుడు హనీష్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా మేఘన మెడికల్ పార్ట్నర్ మద్దాల హేమంత్ మాట్లాడుతూ బాలుడికి చికిత్స నిమిత్తం చెన్నై వెళ్తే సుమారు 15 నుంచి 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తల్లిదండ్రులు అంత ఖర్చు భరించలేని పరిస్థితిలో చీరాల అనిత హాస్పిటల్ డాక్టర్ బాలాజీ ముందుకు వచ్చి వైద్యం చేయడం సంతోషకరమని, ఈ సంఘటన తెలిసిన వెంటనే తన స్నేహితులు అందరూ కలిసి ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చినందుకు వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ మునుముందు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుంటామన్నారు.

జనసేన నేతలు సంబరాలు

విశాలాంధ్ర-కురిచేడు : ఎన్నికల కమిషనర్ జనసేన పార్టీకి గ్లాస్ గుర్తు కొనసాగిస్తూ కేటాయించడంపై స్థానిక మండల జనసేన పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక పాత పోలీస్ స్టేషన్ సెంటర్లో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద జరిగిన సభలో ఆ పార్టీ నాయకులు మూల కాల సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రజలకు జనసేన గుర్తు ఉన్న గాజు గ్లాసులను పంపిణీ చేశారు పార్టీ సీనియర్ నాయకుడు కృంగిమస్తానయ్యకు మొదటగా గ్లాసులు అందించి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కురిచేడు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి జనసైనికుల సత్తా చాటుతామని తెలిపారు అనంతరం తేనేటి విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పసుపులేటి వాసు కురంగి చంద్రబాబు అయ్యప్ప షేక్ మీరావలి మాసారపు తిరుపతయ్య షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తాం

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాలవీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-కనిగిరి : స్థానిక డిగ్రీ కాలేజ్ నందు సోమవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అదనపు భవనాల నిర్మాణం కొరకు శంకు స్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అంటే దేవాలయం తో సమానం అని అలాంటి కళాశాల భవనాల నిర్మాణానికి నేడు శంకు స్థాపన చేయటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య అనేది విలువలతో కూడుకున్నదని నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు నిర్మాణ ప్రదాతలని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక అమరావతి గ్రౌండ్ నందు ప్రెస్ మీట్లో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి మన ప్రభుత్వంలో జరుగుతోందని.. సూపర్ సిక్స్ హామీలన్నీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుందని అలాగే వైయస్సార్సీపి పార్టీలో రెండో స్థానంలో ఉన్నటువంటి విజయసాయి రెడ్డి పార్టీని వీడి బయటకు వెళ్లారని ఇంకా చాలా మంది పార్టీని వీడుతారని భవిష్యత్తులో వైసీపీ పార్టీ కనుమరుగు అవుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ముక్కు నరసింహారెడ్డి మాట్లాడుతూ నేటి విద్యాశాఖ మంత్రి యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర మొదలుపెట్టి రెండు సంవత్సరాలు కావస్తుందని... విజయనగరం జిల్లా వరకు ఆయన పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకొని రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడానికి కృషి చేశారని అన్నారు. కనిగిరి ప్రాంతంలో ట్రిబుల్ ఐటీ, బైపాస్, రైల్వే అలాగే వెలుగొండ ప్రాజెక్ట్ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని, రిలయన్స్ బయోగ్యాస్ కూడా త్వరలోనే నారా చంద్రబాబు నాయుడు లోకేష్ చేతులమీదుగా మొదలు పెడతామని... కనిగిరి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. డిగ్రీ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎమ్మార్వో, ఎంపీడీవో,ఎంపీపీ దంతులూరి ప్రకాశం, టీడీపీ టౌన్ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, టిడిపి తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, షేక్ ఫిరోజ్, టిడిపి మండల అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి రహీముల్లా, జనసేన పట్టణ అధ్యక్షుడు ఇండ్ల రమేష్, అంజి నాయుడు, తదితర ఎన్డీఏ కూటమి నాయకులు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు కాలేజ్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కనిగిరి నూతన డీఎస్పీ

విశాలాంధ్ర - కనిగిరి: కనిగిరి సబ్ డివిజన్కు నూతన డిఎస్పీగా నియమితులైన పి సాయి ఈశ్వర్ యశ్వంత్ సోమవారం కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ షేక్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ వర్క్ ఇనిస్పెక్టర్ లింగాలకు ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర నాగులుప్పలపాడు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగుల్పులపాడు మండలం హౌసింగ్ వర్క్ ఇనిస్పెక్టర్ లింగాల లాజరు ప్రతిభ పురస్కారం అందుకున్నారు. గత దశాబ్దంన్నర కాలంగా ఆయన హౌసింగ్ విభాగంలో పనిచేస్తున్నారు. పేదలు ఇళ్లమంజూరులో ఎదురయ్యే ఇబ్బందులను సరిచేస్తూ వారికి అందుబాటులో ఉన్నారు. ఆయన ఆ శాఖ పీడీ పెరుగు శ్రీనివాసరావు చేతులమీదుగా ప్రతిభ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ను అభినందించారు.

ఆరోను బాబుకి అభినందన

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక బీఆర్ అంబేద్కర్ కె ఆరోను బాబు ఉత్తమ ప్రిన్సిపాల్గా ఎంపికై నందున రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ మీదు గా ప్రశంస పత్రాన్ని అందుకున్న సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర మరియు విద్యార్థులు అభినస అభినందన సభను ఏర్పాటు చేసి సత్కరించి అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఎస్ఐగా నాగరాజు

విశాలాంధ్ర-ముండ్లమూరు : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరి పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకురావడంతలో ముండ్లమూరు ఎస్సై వై నాగరాజు కు జిల్లా ఉత్తమ ఎస్ఐగా అవార్డు అందు కోవడం జరిగింది. సోమవారం ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ శాఖకు సంబంధించిన అవార్డును ప్రధానం చేశారు. 2024 జనరల్ ఎలక్షన్లలో ముండ్లమూరు మండలంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలజరగకుండా శాంతి బాధితులు కాపాడలంలో మంచి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఐ అవార్డును అందుకున్నారు. జిల్లా అధికారులు నాపై నమ్మకం ఉంచి ఉత్తమ అవార్డు అందజేసినందుకు జిల్లా ఎస్పీఆర్ దామోదర్, దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ, దర్శి సిఐ వై రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది సహాయ సహకారాలతో మండలంలో శాంతి భద్రతలు కాపాడంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఆర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన మీ కోసం" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ తో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 278 అర్జీలు వచ్చాయి. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని. అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ, రీ ఓపెన్ కేసులు రాకుండా చూడాలని ఆమె ఆదేశించాడు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ .బి.చిన ఓబులేసు, డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, పార్ధసారథి. విజయజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. చీమకుర్తికి చెందిన ఎన్. గోవిందమ్మ కుటుంబ సభ్యుల మధ్య భూ వివాదంపై జిల్లా కలెక్టరుకు ఆర్జీ ఇవ్వడానికి మీ కోసం కార్యక్రమానికిని వచ్చారు. ఆ సమయంలో కలెక్టరు గారు వేరే కార్యక్రమంలో ఉండడం. తో సదరు అర్జీని జాయింట్ కలెక్టరు స్వీకరించారు. గోవిందమ్మను ప్రత్యేకంగా వేదిక పైకి పిలిపించుకుని తన పక్కనే కుర్చీలో కూర్చోబెట్టి ఆమె సమస్యను అడిగి తెలుసుకున్నారు. సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ముండ్లమూరివారిపాలెంలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని ముండ్లమూరి వారి పాలెంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్య అధికారి శివరామకృష్ణ గొర్రెలు, మేకలు, గేదెలకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి గర్భకోశ వ్యాధులు నిర్ధారణ, గొంతు వ్యాపు వ్యాధి, చూడు పరీక్షలు చేశారు. నిరోధక టీకాలు గొర్రెలకు, మేకలకు నట్ల నివారణ మందులు తాపించారు. ఈ కార్యక్రమంలో పాడి పరిశ్రమ రైతులు పశు వైద్యులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధుల సమన్వయం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : అధికారులు ప్రజాప్రతినిదులు సమన్వయంతో గ్రామాలఅభివృద్ధి చేసుకోవాలని ఎంపిపి ,ఎం పి డి ఓ నలమలపు అంజమ్మ ,వై మహలక్ష్మిలు పేర్కొన్నారు సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి నలమలపు అంజమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం వాడీగా వేడిగా సాగింది ఈసందర్భంగా ఎంపిడిఓ మహలక్ష్మి మాట్లాడుతూ మండల సమావేశం లో అందరు నియమ నిబందనలు పాటించాలన్నారు సమావేశానికి వచ్చిన సభ్యులు రికార్డులో సంతకం చేసిన వారు మాత్రమే సమావేశానికి అర్హులని వారే సమస్యలపై మాట్లాడవలసి ఉంటుందని తెలిపారు ఈసందర్భంగా గ్రామాల్లో ప్రదానంగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు , రెవిన్యూ సమస్యలు ఉన్నాయన్నారు వాటికి సంబంధించిన రెండు శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. పంచాయతీ రాజ్ అధికారి వీరాంజనేయులు మాట్లాడుతూ 16గ్రామాలకు 33 పనులకు సంబంధించి ఉపాదిహామి నిదులతో సిసి రోడ్ల నిర్మాణానికి 3.30 కోట్లు మంజూరుకాగ 31 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గతంలో ఆగిపోయిన 60లక్షల పనులకు సంబంధించి సిసి రోడ్లు బిటి రోడ్ల నిర్మాణానికి తిరిగి మంజూరైనట్లు తెలిపారు వెలుగు ఏపిఎం నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఒమ్మెవరం నిదులు గోల్ మాల్ సందర్భంగా స్త్రీనిధి నిదులు మంజూరు కాలేదన్నారు. హసింగ్ ఏఇ హేమలత మాట్లాడుతూ 1148గృహాలు మంజూరుకాగా వాటిలో లేఅవుట్ కు సంబంది 452కు గాను 106 గృహాలు పూర్తి అనవిసవి అన్నారు. మిగిలిన 346గృ హాలు వివిద దశల్లో ఉన్నాయన్నారు స్వంతస్థలాలకు సంబందించి 696మంజూరు కాగా 592గృహాలు పూర్తిగాగ 104 గృహాలు వివిద దశల్లో ఉన్నాయన్నారు మిగిలిన శాఖల వారిగా వాడీగా చర్చసాగింది ఈకార్యక్రమంలో అధికారులు ,సర్పంచ్లు , కార్యదర్శులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-పెద్దారవీడు మండలంలోని సానికవరం గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు కోటేశ్వరరావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సోమ వారం గ్రామానికి వెళ్లి కోటేశ్వరరావు కుటుంబసభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోటేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచి మూల వెంకట రమణారెడ్డి, వైస్ ఎంపీపీ పోటు గంగయ్య వైసిపి నాయకులు పల్లపు ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఎంపీడీవోకు సన్మానం

విశాలాంధ్ర - బేస్తవారిపేట : జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా ఎంపికై జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్న ఎంపీడీవో ఏవీ రంగనాయకులును ఎంపీపీ వేగినాటి ఓసూ రారెడ్డి సోమవారం సన్మానించారు. జడ్పీటీసీ బీవీ రాజయ్య, శ్రీధర్రెడ్డి, వెన్నా భాస్కర్ రెడ్డి, బారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పెరుమారెడ్డి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 28 । జనవరి । 2025

ఖోఖో రాష్ట్రజట్టుకు చెరుకుపల్లి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాటూరు లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు కాటూరు వాసంతి తుమ్మ ఉమా హర్షితలు రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 26వ తేదీన ఉమ్మడి గుంటూరు జిల్లా నకరికల్లు లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో చూపిన ప్రతిభ ఆధారంగా వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు కాటూరి శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం హార్బర్ వెళ్లే రహదారి పక్కనే ఉన్న మూడు పూరీల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆదివారం రాత్రి పూర్తిగా దగ్ధమయ్యాయి.దీంతో బాధిత కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, నియోజకవర్గ టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు సోమవారం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, తహసీల్దార్ షాకీర్ పాషా సంఘటన స్థలానికి చేరుకుని నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయంతో పాటు ఒక్కొక్క కుటుంబానికి 20 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార అందజేశారు.బాధ పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ, సహకారాలు అందే విధంగా కృషి చేస్తామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు.వారి వెంట నాయుడు నరసింహమూర్తి, నాయుడు గోపి, ఇమ్రాన్ ఖాన్, కన్నా మీరయ్య, నాగరాజు (సిద్ధాంతి), అధికారులు ఉన్నారు.

గణతంత్ర వేడుకలకు హాజరుకాని అధికారులపై చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు, హైటీ కార్యక్రమానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ పండుగ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం క్షమార్హులన్నారు. అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు కానీ అందులో ఆయా శాఖల అధికారులు లేకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. గణతంత్ర దినోత్సవానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలకు హాజరైన అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ బట్టు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి హెల్మెట్ తప్పనిసరి

- డీఎస్పీ రామాజనేయులు

విశాలాంధ్ర - బాపట్ల : ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా ఫిబ్రవరి 1వ తేదీ నుంచి హెల్మెట్ ధరించాలని లేకుంటే అపరాధ రుసుం విధించనున్నట్లు బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు. ద్విచక్రవాహనంపై వెళ్లే ఇరువురికి హెల్మెట్ ఉండాలన్నారు. వాహన చట్ట నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అనంతరం సిబ్బందికి హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాంబాబు, రూరల్ సీఐ హరికృష్ణ తదితరులున్నారు.

అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదయ్యే అర్జీలను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు. మా సమస్యలు పరిష్కరించండంటూ బాధితులు అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్కి విన్నవించారు. వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్ కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. పీజీఆర్ఎస్ లో 121 అర్జీలు నమోదు అయ్యాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధికారులు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సు, సర్వే గ్రామ సభలలో వచ్చిన అర్జీలలో 3400 అర్జీలు ఆడిటింగ్ కు ఉన్నాయన్నారు. వాటిని పరిశీలించి వంద శాతం పరిష్కరించాలన్నారు. నిజాంపట్నం, మార్టూరు, కారంచేడు, జె పంగులూరు, భట్టిప్రోలు, చీరాల మండలాలలో అర్జీలు సక్రమంగా ఆడిటింగ్ జరగడంలేదన్నారు.వాటిని పరిష్కరించకపోవడంపై ఆయన ఆరా తీశారు. పెండింగ్ అర్జీలపై పూర్తిస్థాయిలో ఆడిట్ చేయాలని, గడువులోగా పరిష్కరించాలని వీక్షణ సమావేశం ద్వారా మండల అధికారులను ఆదేశించారు. బాపట్ల, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో అర్జీల పరిష్కారం పై టీమ్ని ఏర్పాటు చేసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అర్జీలను వెనువెంటనే పరిష్కరించు టకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గిరిజనులకు న్యాయం చేయండి



విశాలాంధ్ర - చీరాల : వివక్ష పూరితంగా పదేపదే వేధింపులకు గురిచేస్తున్న ఈపురుపాలెం పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకొని పేదలైన గిరిజనులకు న్యాయం చేయాలని ప్రజావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి ఏసు రత్నం అన్నారు.సోమవారం చీరాల రోడ్లు భవనాలు కార్యాలయంలో ఇపురుపాలెంలో హైకోర్టు పరిధిలో ఉన్న కేసుకు సంబంధించి పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నోటీసులను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గుమ్మడి ఏసు రత్నం మాట్లాడుతూ 1974లో ఇపురుపాలెం గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 206/2 సి 1లో రెండున్నర సెంట్లు స్థలం కొనుగోలు చేసి అప్పటి నుంచి నేటి వరకు తమ పూర్వీకులు మేము పంచాయతీ కి పన్నులు వగైరా చెల్లించుకుంటున్న మన్నారు. తమ ఇంటి ఎదురు ఆర్ అండ్ బి స్థలం వాడుకుంటున్నమని దానికి కొందరు చోట నాయకులు కుట్ర పన్ని వివక్ష చూపిస్తూ ప్రతిసారి పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై తమను పదేపదే వేధిస్తున్నారన్నారు. పంచాయతీ పరిధిలో ఆక్రమణకు గురైన ఆర్ అండ్ బి రోడ్డును ఎక్కడ కట్టడాలు తొలగించకుండా ఎస్టీల మనే వివక్షతో తమను వేధిస్తున్నారన్నారు.ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే తమ అనుమతులు లేకుండా రోడ్డుకు అనుకొని ఉన్న ఇళ్లను సైతం కూల్చాలని ప్రయత్నిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై ,ప్రోత్సహిస్తున్న చోట నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాల మహిళలు మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు.

వివక్ష చూపిస్తూ వేధిస్తున్నారు

- నేను పుట్టిన నాటి నుంచి ఇక్కడే నివాసం ఉంటున్నాము కావాలనే కొందరు తమపై వివక్ష చూపిస్తూ వేధిస్తున్నారు.హైకోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని కావాలనే ఇళ్ళు కులుస్తామని కార్యదర్శిచే నోటీసులు ఇప్పిస్తున్నారు.కోర్టు తీర్పు వచ్చేదాక కూడా ఆగలేక ఎస్టీ కులాలకు చెందిన వారమనే వేధిస్తున్నారు.శాసన సభ్యులు మాలకొండయ్య కలుగజేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాము.

కే.నాగరాజు ..బాధితుడు

గిరిజన కుటుంబాలపై వివక్ష

గిరిజన కుటుంబాలపై కావాలనే కొందరు చోట నాయకులు పదేపదే వివక్ష చూపుతూ పంచాయతీ కార్యదర్శిని అడ్డం పెట్టుకొని వేధిస్తున్నారని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

బాలిగ కుమారి...బాధిత మహిళ

స్విమ్మింగ్లో సత్తాచాటిన నాగబ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ సిబ్బంది క్రీడలలో కూడా సత్తాచాటాలని, క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించి స్విమ్మింగ్ లో సాధించిన మెడల్స్ ను, ప్రశంసా పత్రాలు అందజేశారు. 2025 జనవరి నెలలో గుజరాత్ రాష్ట్రంలోని పోరుబందర్ లో జాతీయ స్థాయిలో జరిగిన ఆల్ ఇండియా సీ స్విమ్మింగ్ కాంపిటీషన్లో 2 కిలోమీటర్ల దూరాన్ని 40 నిమిషాలలో, 5 కిలోమీటర్ల దూరాన్ని 2 గంటల 2 నిమిషాలలో ఈదుకుంటూ వెళ్లి సత్తా చాటాడు. గత సంవత్సరం నవంబర్ నెలలో స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపిలో జరిగిన "4వ నేషనల్ ఓపెన్ వాటర్ చాంపియన్షిప్ పోటీలలో 5 కిలోమీటర్ల దూరాన్ని 1 గంట 34 నిమిషాలలో ఈది సిల్వర్ మెడల్ పొందినాడు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో మహారాష్ట్ర స్టేట్ అమెచ్యూర్ అక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాల్వాన్ లోని చివల్ బీచ్లో జరిగిన "10 కిలోమీటర్ల ఓపెన్ స్విమ్మింగ్ రేస్" ను 2 గంటల 7 నిమిషాలలో పూర్తి చేసి జాతీయ స్థాయిలో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని విస్తరించాడు. స్విమ్మింగ్ లో మొత్తం 4 మెడల్స్ సాధించాడు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో పాల్గొని సత్తాచాటాలని ఎస్పీ ఆకాక్షించారు. క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని సులభంగా జయించవచ్చునన్నారు. అంతేకాకుండా క్రీడలతో శరీరం దృఢంగా తయారవడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని క్రీడా పోటీల్లో పాల్గొని సత్తా చాటాలని పిలుపునిచ్చారు. క్రీడలలో మంచి ప్రతిభ కలిగిన పోలీస్ అధికారులను సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.